జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల | పెద్ద పల్లి | రాజన్న సిరిసిల్ల
గురువారం 08 ఏప్రిల్ 2026 10 పేజీలు



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర
## స్థాయి అవార్డులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి**

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి;** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో

2

పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం:
## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- మహిళలే కేంద్రంగా ప్రభుత్వ పథకాల అమలు.
- గర్శకుర్తి లో రూ.10 లక్షలు, వెంకంపల్లి లో రూ.5 లక్షల తో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.
- పలు గ్రామాల్లో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**గంగాధర ఏప్రిల్ 08:(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బుధవారం గంగాధర మండలం ఇస్లాంపూర్, కోట్ల నరసింహులపల్లి, గర్షకుర్తి

2

## మానేరు రివర్ ఫ్రంట్ పనులు వేగవంతం చేయండి..
## అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి..

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 8( ప్రజాజ్యోతి )** కరీంనగర్ నగరానికి మరింత అందం చేకూర్చే మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు ఆదేశించారు. మిగిలిన పెండింగ్ పనులను (బ్యాలెన్స్ వర్క్స్) త్వరితగతిన పూర్తి చేసి, ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

2




## ఎండిఆర్-టీబీ చికిత్సలో
## శస్త్రచికిత్స కీలకం

**వైద్య రంగంలో అధునాతన విధానాలు**

**యశోద హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ మంజునాథ్ బాలే**



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి )**
భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిన మల్టీ డ్రగ్‌రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ (ఎండిఆర్‌టీబీ) నివారణలో బహుళ విభాగాల సమన్వయం ఎంతో అవసరమని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాలే అన్నారు. బుధవారం యశోద హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

2



## ప్రతి రోజు ప్రాణాలకు పరీక్ష..
# రైల్వే ట్రాక్ దాటుతున్న ప్రజలు

**రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక ప్రజల అవస్థలు**

**ఆగిన రైలు బోగీల కింది నుండి ప్రయాణం**

**ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి హామీ – అమలు ఎప్పుడు?**

**జమ్మికుంట, ఏప్రిల్ 08 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట రైల్వే స్టేషన్‌కు ఆనుకుని ఉన్న కొత్తపల్లి ప్రజలు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి రైల్వే ట్రాక్ దాటుతున్నారు. గత నాలుగేళ్లుగా కొత్త రైల్వే ట్రాక్ పనులు కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, నిత్యావసరాల కోసం వెళ్లే మహిళలు, ఉద్యోగస్తులు, వృద్ధులు ప్రమాదమని తెలిసినా గత్యంతరం లేక ట్రాక్ మీదుగా నడుచుకుంటూ వెళ్తున్నారు.

2

### మానేరు రివర్ ఫ్రంట్ పనులు వేగవంతం చేయండి..

## అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి..

**మెదటి పేజీ తరువాయి**

బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, టూరిజం, రెవెన్యూ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మానేరు రివర్ ఫ్రంట్ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తైన పనులు, ఇంకా మిగిలిన పనుల స్థితి, అవసరమైన బడ్జెట్, భూ సేకరణ పురోగతి వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, మిగిలిన పనులను బడ్జెట్ ప్రకారం చేపట్టాలని స్పష్టం చేశారు. బ్యూటిఫికేషన్ వర్క్స్, రైలింగ్, గార్డెనింగ్ వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ద్వారా కరీంనగర్ నగరానికి కొత్త శోభ చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం కార్పొరేషన్, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా బైపాస్ రోడ్డు నుంచి మానేరు రివర్ ఫ్రంట్ వరకు రోడ్డు కనెక్టివిటీ పనులను ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ ఈఈ సదయ్య, డీఈలు, తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, టూరిజం కార్పొరేషన్ ఏఈ జీవన్ రెడ్డి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర

## స్థాయి అవార్డులు

**మెదటి పేజీ తరువాయి**

ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్తీషియా విభాగం) డాక్టర్ కే. శ్రీధర్ గారు ప్రథమ అవార్డు అందుకున్నారు. అలాగే 3 వేలకుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు రెండవ అవార్డు లభించింది. తెలంగాణ డయాగ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి గారు నాలుగో అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ గారికి చూపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సూపరింటెండెంట్‌ను, వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని, సపోర్టింగ్ మరియు సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు. ఇదే స్పూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రతి రోజు ప్రాణాలకు పరీక్ష..

# రైల్వే ట్రాక్ దాటుతున్న ప్రజలు

**మెదటి పేజీ తరువాయి**

రెండు కిలోమీటర్ల దూరం తగ్గించుకోవాలనే ఉద్దేశంతో ఈ ప్రమాదకర మార్గాన్ని ఎంచుకుంటూ రైల్వే భద్రతా నియమాలను పూర్తిగా విస్మరిస్తున్నారు.ప్రత్యేకంగా రైలు నిలిచిన సమయంలో బోగీల క్రింద నుంచి దాటే ఘటనలు తరచూ జరుగుతున్నాయి. రైలు ఎప్పుడైనా అకస్మాత్తుగా కదిలే ప్రమాదం ఉండటంతో ఇది ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు కూడా ఇదే మార్గాన్ని వినియోగించడం మరింత ఆందోళనకరంగా మారింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేకపోవడం వల్ల ప్రత్యామ్నాయం లేక ఈ ప్రమాదకర మార్గాన్ని ఆశ్రయిస్తున్నామని వారు తెలిపారు. అధికారులు స్పందించకపోతే ఎప్పుడైనా విషాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**ఆగిన రైలు బోగీల కింద నుంచి ప్రయాణం :**

జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద ఆగిన రైలు బోగీల కింద నుంచి ప్రజలు సమయం ఆదా కోసం దాటుతున్నారు. అయితే రైలు ఎప్పుడైనా కదిలే అవకాశం ఉండటంతో తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశముంది. చట్టపరంగా రైల్వే బోగీల కింద నుంచి వెళ్లడం, పట్టాలపై నడవడం నేరమని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ఉద్యోగస్తులు, విద్యార్థులు సమయపాలన కోసం ప్రమాదకర ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే జమ్మికుంటలో రైల్వే ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ, అవి ఆత్మహత్యల, ప్రమాదలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి హామీ – అమలు ఎప్పుడు? :**

జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరించేందుకు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గతంలో హామీ ఇచ్చారు. డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌ను సింథటిక్ వాకింగ్ ట్రాక్‌గా, మినీ స్టేడియంగా అభివృద్ధి చేయడం, రైల్వే స్టేషన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, నాన్ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు ఎటువంటి పనులు ప్రారంభం కాలేదు. మాజీ మంత్రి, ఎంపీ ఈటెల రాజేందర్ కూడా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి హామీ ఇచ్చినా బడ్జెట్ మంజూరు కాకపోవడంతో ప్రజల సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మెదటి పేజీ తరువాయి**

రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను, గర్శకుర్తిలో రూ.10 లక్షలు, వెంకంపల్లి లో రూ.5 లక్షల తో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే ఇస్లాంపూర్, మల్లాపూర్, వెంకంపల్లి, మధురానగర్,చర్లపల్లి(ఎన్)బూరుగుపల్లి, కోట్ల నరసింహులపల్లి, గర్శకుర్తి, కురిక్యాల, గర్శకుర్తి, గట్టుభూత్కూర్ గ్రామాల్లో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న స్వశక్తి సంఘం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ... నూతన గ్రామపంచాయతీలను



ఏర్పాటు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందని గుర్తు చేశారు. కనీసం గ్రామపంచాయతీలకు సొంత భవనాలను నిర్మించి ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని నూతన గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించి, భవనాలను పూర్తి చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రతి గ్రామంలో శివ శక్తి సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. చొప్పదండి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రోల్ మోడల్ గా తీర్చిదిద్దామన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత , ఎంపీడీవో డి. రాము, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ ,సర్పంచులు రామిడి రాజిరెడ్డి,బారాజు ప్రభాకర్ రెడ్డి , వేముల భాస్కర్, గుండా వేణి లావణ్య తిరుపతి ,ఎడవెల్లి విజయ, కాదరి రేణుక కనకయ్య, రాచమల్ల రవి, దూలం కల్యాణ్,గునుకొండ బాబు, రెండ్ల శ్రీనివాస్,బాసవేణి శ్రీనివాస్,దానే అనసూర్య ఒదేలు, బాబ లక్ష్మి మధు, కవిత మల్లేశం, బిర్ల ఆనందం,అరే రాజశేఖర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య, కర్ర విద్యాసాగర్ రెడ్డి ,మేర్జ కొండయ్య, మంత్రి మహేందర్ తదితరులు పా

## ఎండిఆర్‌టీబీ చికిత్సలో శస్త్రచికిత్స కీలకం

**మెదటి పేజీ తరువాయి**

సాధారణ టీబీ మందులకు లొంగని వ్యాధిని ఎండిఆర్‌టీబీ గా పరిగణిస్తారని, దీని చికిత్స అత్యంత క్లిష్టమైనదని వివరించారు. డ్రగ్ థెరపీ ఈ వ్యాధి చికిత్సకు పునాది అయినప్పటికీ, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో శస్త్రచికిత్స ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ఊపిరితిత్తుల భాగానికి వ్యాధి పరిమితమైనప్పుడు, నిరంతర ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు, ఊపిరితిత్తులు దెబ్బతిన్న సందర్భాల్లో శస్త్రచికిత్సను సిఫార్సు చేస్తామన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి లోబెక్టమీ, సెగ్మెంటెక్టమీ వంటి అధునాతన విధానాలను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాధి నిర్వహణలో పల్మోనాలజిస్టులు, సర్జన్లు, మైక్రోబయాలజిస్టుల సమన్వయం రోగి ప్రాణాలను కాపాడుతుందని స్పష్టం చేశారు. టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, మందుల వాడకంలో ఎట్టి పరిస్థితుల్లోనూ విరామం ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనంతరం కరీంనగర్ కు చెందిన మహిళా కు యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ లో విజయవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు. అనంతరం మహిళా ఆమె తండ్రి యశోద హాస్పిటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ వివాదం

- **తహసీల్దార్, ఎంపీడీవోలకు పాలకవర్గం వినతి**



**బుగ్గారం ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి ) :**బుగ్గారం మండలంలోని మద్దూనూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) చెక్కుల పంపిణీపై వివాదం చెలరేగింది. గ్రామ సర్పంచ్ పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణీ చేయడాన్ని ప్రోటోకాల్ ఉల్లంఘనగా ఆరోపిస్తూ తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేశారు.
గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, మాజీ సర్పంచ్ బత్తుల తిరుపతి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. అయితే ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో స్థానిక ప్రజా ప్రతినిధులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, వారిని పక్కన పెట్టి కార్యక్రమం నిర్వహించడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ప్రోటోకాల్ ఉల్లంఘనగా భావిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ పాలకవర్గం తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం సమర్పించింది.
వినతిని స్వీకరించిన అధికారులు ఈ అంశంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీ.



**మేడిపల్లి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలో బుధవారం రోజున గ్రామంలోని ప్రైమరీ స్కూల్లోని విద్యార్థులకు మార్గదర్శి యూత్ వారు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు పెట్టడం జరిగింది. ఈ వ్యాసరచన అంబేద్కర్ గారి జీవిత చరిత్ర గురించి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కటకం సురేందర్, మాజీ ఉప సర్పంచ్ బన్న రాజేందర్, కటకం భూమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిపన్నుపై 5% రిబేట్‌ను సద్వినియోగం చేసుకోండి

- **మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్**

**జమ్మికుంట, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఇంటిపన్ను చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 5% రిబేట్‌ను తప్పకుండా వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సూచించారు. బుధవారం వార్డులలో పర్యటిస్తూ ఇంటిపన్ను వసూళ్లలో పాల్గొన్న ఆయన, ముందస్తుగా పన్ను చెల్లించడం ద్వారా రిబేట్ లాభాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రజలు బాధ్యతగా పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆదిలోనే అడ్డంకులు..

- **ఉదయం భూమి పూజ మధ్యాహ్నం నిరసనలు ,**



**ఎండపల్లి, ఏప్రిల్ 08,ప్రజా జ్యోతి** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ రాజ్యాంగ రచయిత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను స్పూర్తిగా నేటి యువత తీసుకోవాలనే లక్ష్యం తోమండలంలోని కొత్త పేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకు ,గ్రామపంచాయతీ తీర్మానం చేసి ,పంచాయతీ ఆవరణలోనీ ఆబాది భూమిలో ఏర్పాటు చేసి అంబేద్కర్ జయంతి నాడు విగ్రహ ఆవిష్కరణ చేయుటకు ఏర్పాట్లూ చేశారు. అందులో భాగంగా బుధవారం రోజు గ్రామపంచాయతీ స్థల ఆవరణలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు.ఉదయం ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. గ్రామపంచాయతీ తీర్మానంతో ఆబాది స్థలంలో ఏర్పాటు చేసే విగ్రహానికి గ్రామంలోని కొన్ని అగ్రవర్ణాల కుట్ర లతో విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడానికి స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినా స్థానికులు విగ్రహాన్ని అడ్డుకుంటామని హెచ్చరించడం కొసమెరుపు,విగ్రహ ఏర్పాటు స్థలం ప్రభుత్వానిదే: ఎంపీడీవో కృపాకర్ ,గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహ స్థలం ప్రభుత్వ ఆబాది భూమి అని, విగ్రహ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేవని, విగ్రహ ఏర్పాటును అడ్డుకుంటే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.

## బుగ్గారం మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**బుగ్గారం ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి ):** బుగ్గారం మండల కేంద్రంతో పాటు శేకల్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గౌరవ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మంజూరైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు.
మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేయగా, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కోడిమ్యాల రాజన్న, జంగా శ్రీనివాస్, తాడెపు లింగన్న, పోచమ్మ కమిటీ చైర్మన్ మసర్తి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.అలాగే శేకల్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గాలిపెల్లి వెంకన్న, సుధీర్ సింగ్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నంది తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ బంక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అవసరంలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని పేర్కొన్నారు.




## శ్రీ సీతారామచంద్ర టస్వామి ఆలయానికి సోఫా సెట్ విరాళం

**ముస్తాబాద్, ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి):**
ఆవునూరు గ్రామంలోశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి నక్కల నరసింహారెడ్డి కుమార్తె నక్కల సరిత, సుధాకర్ రెడ్డి దంపతులు సోఫా సెట్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం పట్ల గ్రామస్థులు మరియు ఆలయ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## వెంకంపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ఏప్రిల్ 08:(ప్రజా జ్యోతి)**గంగాధర మండలం వెంకంపల్లి గ్రామంలో బుధవారం చొప్పదండి మేడిపల్లి సత్యం మహిళ స్వయం సహాయక సంఘ భవనం,అంగన్వాడీ భవన శంకుస్థాపనలు మరియు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండవేని లావణ్య తిరుపతి ఎమ్మెల్యే సత్యని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో డి. రాము, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, ఉప సర్పంచ్ కమలాకర్,వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు, యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు ,



**ఎండపల్లి, ఏప్రిల్ 08,ప్రజా జ్యోతి** మండలంలోని ఉండేడ గ్రామం లో వీధి లైట్ల నిర్వహణలో భాగంగా విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు, రోడ్లకు ఇరు వైపుల విద్యుత్ పాల్ లా కింద ఉన్నపిచ్చి మొక్కలను గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి సిబ్బందిచే తొలగించారు, ట్రాన్స్‌ఫార్మర్లు తరచుగా మరమ్మతులకు గురికాకుండా ఉండేందుకు, వాటి చుట్టూ ఉండే చెట్లను, కొమ్మలను తొలగిస్తారు. ఈదురుగాలులు, వర్షాలకు చెట్లు, కొమ్మలు విరిగి కరెంట్ తీగలపై పడకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపడతారు.రోడ్ల పక్కన ఉండే చెట్లు వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగే అవకాశాలు ఉంటాయని అందుకే అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు,పాల్గొన్నారు

## రైతుల కంట కన్నీరు ప్రభుత్వానికి పట్టదా.

■ బిజెపి జిల్లా అధ్యక్షులు రెండవేణి గోపి...



**కొనరావుపేట, ఏప్రిల్.08(ప్రజా-జ్యోతి)** వడగళ్ల వానతో సర్వం కోల్పోయిన రైతుల దుస్థితిని చూసి కూడా ప్రభుత్వం చలించకపోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి గోపి విమర్శించారు. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో గత ఐదు రోజుల క్రితం వడగళ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కళ్ళముందే పంట నాశనమై అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సర్వేల పేరుతో అధికారులు కాలయాపన చేస్తు రైతులను మభ్య పెడుతు పబ్బం గడుపుతున్నారని అన్నారు. గత సంవత్సరం వెంకట్రావుపేట ఎగులాస్పూర్ గ్రామాల్లో వడగళ్ల వానకు పంటలు దెబ్బతిన్నాయని అప్పట్లోను సర్వేలకే పరిమితమై ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం అందించలేదని గుర్తు చేశారు ఇప్పుడు కూడా అదే తీరును అవలంబిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సర్వేల పేరుతో కాలయాపన చేయడం మానేసి తక్షణమే క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టాన్ని అంచనా వేసి రైతుల ఖాతాలో నష్టపరిహారం జమ చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందే వరకు రైతుల పక్షాన ఉండి పోరాడుతామని స్పష్టం చేశారు అన్నదాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి కోనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పల్లం అన్నపూర్ణ మాజీ ఎంపిటిసి రేణుక శ్రీనివాస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి సహాయం

## కావ్య వివాహానికి పుస్తె అందజేత



**ముస్తాబాద్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి ):** గూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం లింగం చంద్రయ్య, లక్ష్మి దంపతుల కూతురు కావ్య వివాహ సందర్భంగా చిట్నేని మాధవి వేంకటేశ్వర రావు పెద్ద మనసుతో పుస్తె అందజేసి సహాయం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు , చిట్టినేని శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

### రెడ్డి సంఘం ఆధ్వర్యంలో

## దుర్గమ్మకు బోనాలు...



**కోనరావుపేట, ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో దుర్గమ్మకు బోనాల పండుగను నిర్వహించారు. మహిళలు ఒక్క పొద్దులతో బోనాల వండి డబ్బు చప్పులతో, బైండ్ల వారి నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బాలల పరిరక్షణ మంథని మండల కమిటీ

# ఏర్పాటుకు సమావేశం




**మంథని, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం బుధవారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, అనాధ పిల్లలు, బాలల అక్రమ రవాణా, బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు.అదేవిధంగా మంథని మండలంలో బాలల హక్కులను పరిరక్షించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించబడింది.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో సబ్బీర్ పాషా, మంథని ప్రాజెక్ట్ సిడిపిఓ పుష్పలత, ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, మండల వైద్యాధికారి డాక్టర్ మాదవి, మండల విద్యాధికారి లక్ష్మి, సర్పంచ్‌లు నాగుల శారద రాజయ్య, చెరుకు తోట సురేష్, ఆర్ల నాగరాజు, దెబ్బెట రమేష్, లేబర్ డిపార్ట్మెంట్ నుండి రాము, డిసిపియు యూనిట్ సిబ్బంది శ్యామల, హరీష్, శ్రావణ్, మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి లు

### సెంట్రల్ లైటింగ్, రోడ్డు వెడల్పు పనులను

## పర్యవేక్షించిన చైర్ పర్సన్, కమిషనర్



**చొప్పదండి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్, కమిషనర్ మనోహర్ బుధవారం సెంట్రల్ లైటింగ్, రోడ్డు వెడల్పు పనులను పర్యవేక్షించారు. ఈ మేరకు కాంట్రాక్టర్ తో కలిసి రోడ్డుకు ఇరుపక్కల అడ్డంకిగా ఉన్న స్థల యజమానులతో చర్చించారు. సామరస్యంగా చర్చలు జరిపిన అనంతరం కొన్ని నిర్మాణాలను తొలగించారు. మరికొన్ని నిర్మాణాలను తొలగించడానికి సహకరిస్తామని స్థల యజమానులు చెప్పారు. రోడ్డు వెడల్పు, డ్రైనేజీ నిర్మాణానికి స్థలం వదిలిపెట్టి అభివృద్ధి పనులకు సహకరిస్తానని తరుణి అనే మహిళ అన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ కౌన్సిలర్ కొట్టే సునీత, 3వ వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన , 4వ వార్డ్ కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్, 5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష, 6వ వార్డు కౌన్సిలర్ వలుగొత్తుల సురేష్ ,8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 9 వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, 10వ వార్డ్ కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డి , 11వ వార్డు కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, 12 వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి, 13 వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ, వార్డు అధికారులు, జూనియర్ సహాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు వడ్లూరి శ్రీనివాస్, కొట్టె అశోక్, చిల్ల శ్రావణ్ కుమార్, వడ్లురి శ్యాం కుమార్, ముద్దం తిరుపతి ,జిట్ట కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



### మంథని ప్రణామం డే కే సెంటర్ లో

## వృద్ధులకు వైద్య పరీక్షలు

**మంథని, ఏప్రిల్ 08 (ప్రజా-జ్యోతి):** ప్రజా పాలన 90 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ పెద్దపెల్లి ప్రభుత్వ డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో బుధవారం మంథని ప్రణామం డే కే సెంటర్ లో వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. దాదాపు వందమంది వృద్ధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపెల్లి జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ వేణుగోపాల్, నిర్వాహకులు పిటి స్వామి, స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేటర్ మేడగోని రాజమౌళి గౌడ్, సీనియర్ సిటిజెన్ పోరెడి వెంకట్ రెడ్డి లు పాల్గొని వృద్ధులకు ప్రతిరోజు పండగే అను కాన్సెప్ట్ తో వృద్ధులకు అల్పాహారం టి అందజేశారు.ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఈ డేకేర్ సెంటర్లో అనుబంధంగా మానసిక వికలాంగుల పాఠశాల, ఫిజియోథెరపీ సెంటర్, మధ్యాహ్నము వృద్ధులకు త్వరలో భోజనము ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పెద్దపల్లి జిల్లా వయోవృద్ధుల సంక్షేమ అధికారి వేణుగోపాల్ ఈ సందర్భంగా తెలిపారు.



### స్వయం సహాయక సంఘ భవనాన్ని శంకుస్థాపన చేసిన

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ఏప్రిల్ 08:(ప్రజా జ్యోతి)** గంగాధర మండలం మల్లాపూర్ గ్రామంలో బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయం సహాయక సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలేపాక కవిత మల్లేష్ పంచాయతీ పాలక వర్గం సభ్యులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ను ఘనంగా సన్మానించిన డిటిఎఫ్

**చొప్పదండి, ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రం లో ఇటీవల మండల విద్యాధికారిణిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి. జ్యోతి ని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం అభినందించారు. శాలువాతో సన్మానించి, పడిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిలర్ అంజయ్య, జిల్లా కౌన్సిలర్, ఎండి షరీఫ్, మండల శాఖ ఉపాధ్యక్షులు కరుణాకర్, జయలక్ష్మి, సురేందర్, జి. వీరేశం, ఏ. హరిలీల, ఆడిట్ కమిటీ కన్వీనర్ కొండ రవి, సదాశివ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి నాలుగు అవార్డులు

**.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి;** ప్రజలకు అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలకు గుర్తింపుగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో నాలుగు అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణారావు మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్‌ను శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ తెలంగాణ వైద్య ఆరోగ్య రంగంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అరుదైన మైలురాయిని సాధించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక పురస్కారాల్లో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అత్యధిక అవార్డులను సొంతం చేసుకొని రాష్ట్రంలోనే ఉత్తమ ఆసుపత్రిగా నిలవడం గర్వకారణమన్నారు. జిల్లాస్థాయి ఆసుపత్రికి నాలుగు అవార్డులు రావడం విశేషమన్నారు.బెస్ట్ సూపరింటెండెంట్ కేటగిరీలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్ అవార్డు అందుకోగా, ఆరోగ్యశ్రీ కేసుల నిర్వహణలో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించినందుకు మరో అవార్డు లభించింది. టీహబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు నిర్వహించినందుకు మరో అవార్డు దక్కింది. రేడియాలజీ విభాగం తరపున అధిక స్కానింగ్‌లు నిర్వహించినందుకు డాక్టర్ సంధ్యారాణి అవార్డు అందుకోనున్నారు. ఈ అవార్డులను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డామోదర రాజనరసింహ చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు.పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఏడాది కాలంలో ప్రజలకు విస్తృత వైద్య సేవలు అందించిందని తెలిపారు. మొత్తం 3 లక్షల మంది అవుట్ పేషెంట్లకు, 24 వేల మంది ఇన్ పేషెంట్లకు వైద్య సేవలు అందించామని చెప్పారు. ఆర్థోపెడిక్ సర్జరీలు 780, జనరల్ సర్జరీలు 1020, కంటి శస్త్రచికిత్సలు 2520, చెవిముక్కుగొంతు సర్జరీలు 360, డెంటల్ సర్జరీలు 4800 నిర్వహించినట్లు వెల్లడించారు. అలాగే 2400 డెలివరీలు, 9600 ఫిజియోథెరపీ సేవలు అందించారని తెలిపారు.ల్యాబ్ పరీక్షలు 3.60 లక్షలు, అల్ట్రాసౌండ్ స్కాన్లు 25,200, ఈసీజీలు 9,600, 2డీ ఎకో పరీక్షలు 3,060, ఎక్స్‌రేలు 24,000, టిఫ్ స్కానింగ్ 1,800 నిర్వహించినట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ సేవల ద్వారా 3,000 మందికి చికిత్స అందించగా, ఆర్థోస్కోపిక్ శస్త్రచికిత్సలు 4, ల్యాప్రోస్కోపిక్ గాల్ బ్లాడర్ మరియు అపెండిక్స్ శస్త్రచికిత్సలు 40, యూరాలజీ శస్త్రచికిత్సలు 6 నిర్వహించినట్లు వివరించారు.

అదనంగా 130 రూట్ కెనాల్ చికిత్సలు, కళ్లకు 200 లేజర్ చికిత్సలు, 5,400 డయాలిసిస్ సేవలు అందించామని తెలిపారు. నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 800 మందికి పైగా పుట్టిన పిల్లలకు వైద్య సేవలు అందించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి )** స్థానిక బోయవాడ శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిపారు. 5వ తరగతి పూర్తిచేసుకుని 6వ తరగతిలో చేరునున్న 100 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాలల ఏజీఎం M.రాజు గారు విచ్చేసి, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు ఒక విద్యార్థి ఎదుగుదలకు ఉపాధ్యాయుడు ఎంతగా తోడ్పడుతాడో, తల్లిదండ్రులు సహకారం అత్యంత అవసరమని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ న్యాలకొండ పద్మజా మాట్లాడుతూ, చైతన్య యాజమాన్యం విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో పిల్లలకి మార్గం చూపడానికి ముందుంటుందని దానికి తల్లిదండ్రుల సహకరం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ భార్గవి, ఇంచార్జ్ శ్వేత, రోజా, జోనల్ పీఈటి శ్రీకాంత్, ప్రైమరీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బైక్ దొంగిలించన వ్యక్తి ని అరెస్టు

**వేములవాడ,ఏప్రిల్,7:ప్రజాజ్యోతి**

పూర్తి వివరాల ప్రకారం తేదీ 19.09.2025 రోజున మధ్యాహ్న సమయంలో మల్యాల గ్రామానికి చెందిన పీసరి నాగరాజు ఇంటి వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి నేను నా భార్య పిల్లలతో బైక్ మీద వెళుతుండగా మధ్యలో పెట్రోల్ అయిపోయింది అని చెప్పి పెట్రోల్ తెచ్చుకున్నందుకు తన బైక్ ఇవ్వమని మాయ మాటలు చెప్పి అడగగా, అట్టి విషయం ని నమ్మిన పిసారి నాగరాజు తన యొక్క ఫ్యాషన్ ప్రో బైక్ (TS 13 EB 9283) ఇవ్వగా అట్టి వ్యక్తి బైకుని దొంగిలించుకొని వెళ్ళినాడని దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయగా,

దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ద్వారా నేరస్తుడిని గుర్తించి ఈ రోజున దొంగలించబడిన బైకుని పంచుల సమక్షంలో సీజ్ చేసి అట్టి నేరస్తుడైన రాథోడ్ కృష్ణ @ భూక్యా కృష్ణ రాథోడ్ ని అదుపులోకి తీసుకొని జ్యూడిషల్ రిమైండ్ కి పంపినట్లు

ఇట్టి కేసు చేదన లో ఉత్తమ ప్రతిబా కనబరిచిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్, కాదాసు రవి MD సమీ లను ప్రత్యేకంగా అభినందించినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్సై జె రమేష్‌గారు తెలిపారు అలాగే సి సి కెమెరా లను ఏర్పాటు చేసుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, నేర పరిశోధనలో వాటి యొక్క ప్రాముఖ్యత క్రియాశీలంగా ఉం టుందని సూచించారు.

నేరస్థునియొక్కపూర్తివివరములు ,కృష్ణ రాథోడ్ @ భూక్యా కృష్ణ రాథోడ్ s/o ప్రేమ్ సింగ్ రాథోడ్, కులం : లంబాడ, గ్రామం : బుగ్గ రాం తండా, నేరడిగొండ మండ లం, అదిలాబాద్ జిల్లా.

# కెసిఆర్ క్రికెటర్ టోర్నమెంట్ స్థల పరిశీలన చేసిన బి ఆర్ఎస్ నాయకులు

**గంభీరావుపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట లోని కేజీ టు పీజీ ప్రాగణంలో బుధవారం రోజున మండల స్థాయి కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 10 తేదీ నుండి జరగబోయే క్రికెట్ టోర్నమెంట్ కోసం బారస నాయకులు స్థల పరిశీలన చేయడం జరిగింది.

ఈసందర్భంగ బారస మండల ప్రధాన కార్యదర్శి గంద్యాడపు రాజు మాట్లడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల ప్రకారం మండల స్థాయిలో జరగబోయే క్రికెట్ యూత్ కు మానసిక ఉల్లశంతో పాటు శారీరక దారుఢ్యకి, యువత ఐక్యత కు కూడా వేదికగా మారుతుంది అని అన్నారు. అంతేకాకుండా ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాట్లడుతూ యూత్ మానసికంగా ఎదగడానికి ఎంతో దోకదా పడుతాయి అని అన్నారు



ఈకార్యక్రమంలో వార్డ్ సభ్యులు చిలక ప్రశాంత్ మైనార్టీ మండల అధ్యక్షులు వహీద్ సీనియర్ నాయకులు నాగరపు దేవేందర్,మీనయ్య,పిట్ల బాబు,ఇరవైనా సంజీవు, ఆనందం,దోసల శంకర్ క్రీడాకారులు పాల్గొన్నారు...



## పెద్దపల్లిలో పీసీపీ ఎన్‌డీటీ అడ్వైజరీ కమిటీ సమావేశం

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి;** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా పీసీపీ ఎన్‌డీటీ (గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ) అడ్వైజరీ కమిటీ సమావేశం బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డా. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ పొందినట్లు తెలిపారు. వీటిలో ప్రతి నెల 5 నుంచి 10 కేంద్రాలను తనిఖీ చేస్తూ అన్ని కేంద్రాలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఈ నెలలో కూడా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం-1994 (పీసీపీ ఎన్‌డీటీ చట్టం) ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అని వెల్లడించడం నేరమని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ చేసిన వారికి లేదా చేయమని కోరిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తారని హెచ్చరించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను ఫారం-ఎఫ్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని కమిటీ సభ్యులు సూచించారు.ఎంఎచ్‌ఎన్) డాక్టర్ వి. వాణిశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ బి. కిరణ్, ఎం. అనూష రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కె. రాజగోపాల్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు స్వప్న, జిల్లా మాస్ మీడియా ఉప అధికారి ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### కోనేరుపల్లి సర్పంచ్ కు ప్రథమ బహుమతి

**చొప్పదండి, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం కోనేరుపల్లె గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. భారత గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయడానికి, దేశంలోని 1.5 లక్షలకు పైగా ఉన్న గ్రామ సర్పంచులను అనుసంధానిస్తూ ఒకే వేదికపైకి తెచ్చే క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్పంచ్ సంవాద్ యాప్ ను రూపొందించింది. మార్చి నెలలో భారత ప్రభుత్వం ఇచ్చిన "క్రీడా మిత్ర పంచాయతీ " ప్రణాళికలో భాగంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో గ్రామంలోని యువతని క్రీడలవైపు మళ్ళించే విధంగా కృషి చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించి రూపొందించిన వీడియోకు గాను కోనేరుపల్లె సర్పంచ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారు. ఈ మేరకు 35 వేల రూపాయల బహుమతి గెలుచుకున్నారు.దీనికి సహకరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రావ్, మండల పంచాయతీ అధికారి రాజగోపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## తహశీల్దార్ ఎదుట పదిమంది బైండోవర్

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 08,ప్రజాజ్యోతి:**
అక్రమ ఇసుక రవాణా చేస్తున్న పదిమందిని బుధవారం కరీంనగర్ రూరల్ తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూరు మండలం వెల్ది గ్రామానికి చెందిన తాళ్లపల్లి అజయ్,తాళ్లపల్లి అనిల్,వల్లంపహాడ్‌కు చెందిన సంకూరి అనిల్ కుమార్,సంకూరి శ్రావణ్, బొజ్జం కుమార్,సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఇలియాస్, గొల్లపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ రాజశేఖర్, సైదం మహేష్,గున్నాల మల్లేష్, సెలివేరి శ్రీకాంత్‌లు అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడ్డారు.నిందితుల ట్రాక్టర్లను సీజ్ చేసి,కేసులు నమోదు చేసి కరీంనగర్ రూరల్ తహశీల్దార్ ఎదుట హాజరుపరచి ఒక్కొక్కరిపై లక్ష రూపాయల పూచికత్తుతో బైండోవర్ చేశామని పేర్కొన్నారు.




## రిక్వెస్ట్ స్టాప్ బోర్డును ఏర్పాటు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 8( ప్రజాజ్యోతి )**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంకు ఆర్ టీ సి స్టాప్ బోర్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బస్సులు కూడా ఆపడం లేదని తెలుసుకొని గ్రామానికి చెందిన ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి కుమారుడు ఇనుకొండ అశోక్ రెడ్డి మహాత్మనగర్ పేరుతో రిక్వెస్ట్ స్టాప్ బోర్డులు రెండు వైపులా అలాగే ఎం కె మటన్ షాప్ దగ్గర ప్రమాదకర మూల మలుపు వద్ద యాక్సిడెంట్ లు అవుతున్నాయని డేంజర్ జోన్ బోర్డ్ ఏర్పాటు చేయించారు. ఇలాంటి సోషల్ కార్యక్రమలు అశోక్ రెడ్డి ఎన్నో కార్యక్రమలు చేస్తున్నారని గ్రామ ప్రజలు అశోక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, వార్డ్ సభ్యులు నేదునూరి గంగారాజం, ఎద్ద అంజిరెడ్డి, పొన్నాల భులక్ష్మి, గట్టు కార్తిక్ బాబు, పంకెర్ల శ్రీనివాస్,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వాలా కౌశిక్ రావు, జంగం కుమారస్వామి ,కన్నం సాయి,కూర శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గంభీరావుపేట మండలంలో ఒక కొత్త 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు:

**-సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి**

**గంభీరావుపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):**



గంభీరావుపేట మండలంలోని మల్లారెడ్డిపేట గ్రామంలో33/11 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని,విద్యుత్ సరఫరాను మరింత బలోపేతం చేయడం,వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం లక్ష్యంగా ఎన్పీడీసీఎల్ సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి వెల్లడించారు.భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయబడిందని , ఈ సబ్ స్టేషన్ ద్వారా మల్లారెడ్డిపేట గ్రామంతో పాటు శ్రీ గాద, కోళ్లమద్ది పరిసర గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని వివరించారు . దాదాపు రూపాయలు 7 కోట్ల తో ఈ సబ్ స్టేషన్ ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.

# పేద ప్రజలకు అండగా ఇందిరమ్మ రాజ్యం.

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట ,ఏప్రిల్.08 ( ప్రజా జ్యోతి)**పేద ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం అందరికీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.. కొనరావుపేట మండలం బావుసాయి పేట గ్రామంలో 89 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, 35 లక్షల 67 వేల విలువ గల 116 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడాతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా



కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు... ప్రజా ప్రభుత్వంలో గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన దగ్గర ఉంచుకొని విద్య విధానంలో పెను మార్పులు తీసుకువస్తున్నారు అన్నారు.. పేద ప్రజల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు.. గతంలో ఇందిరాగాంధీ ప్రారంభించిన పథకాలు నేటికీ కొనసాగుతుంది అని తెలిపారు..పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల రూపంలో నెరవేరుతుందని తెలిపారు.. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం మతం ప్రాంతం చూడకుండా పార్టీలకతీతంగా నిజమైన అర్హులకు మంజూరు చేసినట్లు తెలిపారు.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాత్రమే 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో టీఎన్జీఓ సభ్యత్వ నమోదు

# కార్యక్రమం ప్రారంభం

**పెద్దపల్లి. ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి;**2026 సంవత్సరానికి గాను తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీఓ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షుడు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఖజానా కార్యాలయం, పెద్దపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నేటి నుంచి విభాగాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రతి నాన్ గెజిటెడ్ ఉద్యోగి రూ.200 చెల్లించి టీఎన్జీఓ సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించే బలమైన గొంతుకగా సంఘం నిలుస్తుందని అన్నారు. టీఎన్జీఓ సంఘ నాయకత్వం ఎప్పటికీ ప్రాథమిక సభ్యునికే ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.జిల్లాలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తదుపరి నిర్వహించే జిల్లా టీఎన్జీఓ ఎన్నికల్లో ఉద్యోగులు ఆసక్తిగా పాల్గొని, ఉద్యోగుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో తొలి సభ్యత్వ రశీదును పెద్దపల్లి జిల్లా ఖజానా శాఖ ఉద్యోగి అయిరెడ్డి సందీప్ రెడ్డికి బొంకూరి శంకర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆడెపు శ్రీనివాస్, కరికే స్వప్న కుమారి, నిమ్మల మనెమ్మలకు సభ్యత్వ రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, జిల్లా సంఘ బాధ్యులు శ్రీధర్, మహేందర్, భూమన్న, శిల్ప, సౌమ్య, స్వప్న, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, ప్రేమ్ సాగర్, జిల్లా ఖజానా శాఖ ఉద్యోగులు సంతోష్, శ్రీనివాస్, రవి, మనెమ్మ, ప్రకాష్, హారిక, దివ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



**ఏప్రిల్ 10తేదీ న**

**ప్రతిమ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో**

# ఉచిత మెగా వైద్య శిబిరం.

**వేములవాడ,ఏప్రిల్,8:ప్రజాజ్యోతి**
వేములవాడ పట్టణంలో లయన్స్ క్లబ్, మాతృశ్రీ హాస్పిటల్ వేములవాడ సౌజన్యంతో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో ఈ నెల 10042026 (శుక్రవారం) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు సేవలు అందించనున్నారు. బీపీ, షుగర్, గుండె, దంత, చర్మ, కంటి, ఎముకలు, మహిళల ఆరోగ్య సమస్యలకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే 2డి ఈకో, ఎక్స్ రే, మామోగ్రఫీ, ఈసీజీ వంటి నిర్ధారణ పరీక్షలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 91000 33082, 96405 15720 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# యువతలో స్కిల్స్ పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి )**జిల్లాలోని పరిశ్రమలు, ఆసుపత్రులు తదితర సేవా రంగ సంస్థల్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.

బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులు, ఫ్యూచర్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ రుచి గుప్తా తో ఏర్పాటు చేసిన సమావేశంలో *కలెక్టర్* మాట్లాడారు.

మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉద్యోగాల కోసం అవసరమైన స్కిల్స్ యువత పెంచుకునేలా చూడాలన్నారు. తమ పరిశ్రమలు, కంపెనీల్లో పనిచేసేందుకు అవసరమైన స్కిల్స్ కల్గిన అభ్యర్థుల కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిని సంప్రదించాలని.. ప్రైవేటు పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు.నైపుణ్యాలు పెంపొందించే ఐటిఐ, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొనేలా చూడాలన్నారు. స్కిల్ అప్ గ్రేడ్ , స్కిల్ డెవలప్మెంట్ గురించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. స్థానిక యువతలో స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఉపాధి కల్పన శాఖ జాయింట్ డైరెక్టర్ రేఖా రాణి, డిప్యూటీ డైరెక్టర్ రమేష్ బాబు, ఉపాధి కల్పన శాఖ వరంగల్ రీజినల్ ఆఫీసర్ రవీందర్, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి తిరుపతిరావు, మెప్మా పీడీ స్వరూప రాణి, పరిశ్రమల శాఖ జీఎం సాల్మన్ రాజ్ , వివిధ శాఖల అధికారులు, టాటా, ఆదర్శ, వరుణ్ మోటార్స్, అపోలో, కరీంనగర్ డెయిరీ , రైస్ మిల్, గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు, మలబార్ గోల్డ్ కరీంనగర్ శాఖప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట కు సేవలు అందించిన కార్యదర్శి కి ఘనంగా వీడ్కోలు



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన ఇటీవల బదిలీపై వెళ్లారు. ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ నిర్వర్తించి బదిలీపై వెళ్లిన ప్రవీణ్ కుమార్ కు సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట ప్రజలను ఎప్పటికీ మర్చిపోనని నేను అందించిన సేవలకు మీ సహకారం అందించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు .సర్పంచ్ ఎలగందుల నరసింహులు ,బాల్రెడ్డి వార్డు మెంబర్లు అంజలి, నారాయణ, గోపాల్ ,అంగూరి ప్రవీణ్ ,చెన్నయ్య ,సాయి కిరణ్ , ఆంజనేయులు ,పంచాయతీ సిబ్బంది నూతన కార్యదర్శి కృష్ణ ,నరేష్ ,బాలకిషన్ ,రామచంద్ర ,మాజీ కోఆప్షన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నూతన గృహప్రవేశం


**గంభీరావుపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట్ మండలం కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ బుధవారం రోజున గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ తో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, తో



కలిసి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని రిబ్బన్ కట్ చేసి కుటుంబ సభ్యులతో కలిసిగృహప్రవేశం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ అంటేనే బడుగు బలహీన వర్గాల వర్గాల పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అప్పుడు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగింది ఇప్పుడు కూడా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిన ఘనత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుంది ఇంకా మళ్లీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయి కొత్తపెల్లిలో ప్రతి ఒక్క నిరుపేదలకు ఇల్లు ఇవ్వడం జరుగుతుంది అలాగే ప్రజలు కూడా ఎప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలోఇందిరమ్మ కమిటీ మెంబర్లు పెద్దూరు గణేష్ఎలుక రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆజాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## డ్యూటీలో స్ట్రిక్ట్---
## ఫిట్‌నెస్‌లో మరింత స్ట్రిక్ట్

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 08,ప్రజాజ్యోతి:**కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సిఐలు తిరుమల్ గౌడ్, బిళ్ల కోటేశ్వర్ ఇప్పుడు కేవలం తమ డ్యూటీతోనే కాదు,తమ ఫిట్‌నెస్‌తోనూ ప్రత్యేక గుర్తింపు సంపాదిస్తున్నారు.ఖాకీ డ్రెస్‌లో కఠినత్వం ఎంత ఉంటుందో వారి జీవితశైలిలో కూడా అదే స్థాయి క్రమశిక్షణ కనిపిస్తుంది. ప్రతిరోజూ తెల్లవారుజామునే



లేచి కనీసం 5 కిలోమీటర్ల రన్నింగ్ చేయడం వీరిద్దరి నిత్యకృత్యం. వాతావరణం ఎలా ఉన్నా,డ్యూటీ ఒత్తిడి ఎంత ఉన్నా---ఫిట్‌నెస్ విషయంలో మాత్రం ఎప్పుడూ రాజీ పడరు.శరీరం బలంగా ఉంటేనే మనసు కూడా ధైర్యంగా ఉంటుందని నమ్మే వీరు,ఆ సిద్ధాంతాన్ని తమ జీవితంలో ఆచరణలో పెట్టారు.డ్యూటీలో ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో ఆరోగ్యం విషయంలోనూ అంతే కట్టుదిట్టంగా ఉంటారు.సమయపాలన,నియమ నిష్టలు,క్రమశిక్షణ ఈ మూడు విలువలను వారు కేవలం విధుల్లోనే కాదు వ్యక్తిగత జీవితంలోనూ పాటిస్తున్నారు.అందుకే వారు ఎప్పుడూ చురుకుగా,ఉత్సాహంగా కనిపిస్తారు.నేటి కాలంలో మనం తినే ఆహారం చాలా వరకు కల్తీమయం అయింది.ఫాస్ట్ ఫుడ్,జంక్ ఫుడ్ అలవాట్లు పెరగడంతో యువత ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు.చిన్న వయసులోనే బీపీ,షుగర్ వంటి సమస్యలు వేధిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఎంత ముఖ్యమో ఈ ఇద్దరు అధికారులు తమ జీవనశైలితో స్పష్టంగా తెలియజేస్తున్నారు."పోలీసులు అంటే పొట్టలు ఉంటాయి"అనే ఒక అపోహ సమాజంలో చాలా కాలంగా ఉంది.కానీ,కోటేశ్వర్ వంటి అధికారులు పూర్తిగా చెరిపేస్తున్నారు.ఫిట్‌గా ఉండటం కేవలం అవసరం మాత్రమే కాదు,అది ఒక బాధ్యత అని వారు నిరూపిస్తున్నారు.పని ఒత్తిడితో ఆరోగ్యాన్ని పట్టించుకోని నేటి యువతకు వీరిద్దరూ నిజమైన ప్రేరణ.రోజుకు కొంత సమయం కేటాయిస్తే ఫిట్‌గా ఉండటం సాధ్యమేనని, క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధ్యమని వారు చూపిస్తున్నారు.డ్యూటీలో కఠినత్వం,ఆరోగ్యంలో కట్టుదిట్టం జీవితంలో క్రమశిక్షణ,ఈ మూడు విలువలను సమతుల్యం చేస్తూ ముందుకు సాగుతున్న నేటి యువతకు నిజమైన రోల్ మోడల్స్‌గా నిలుస్తున్నారు.ఖాకీకి గౌరవం తెచ్చే విధంగా, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చే విధంగా వారు చూపిస్తున్న మార్గం మరెందరికో స్ఫూర్తిగా మారుతోంది.

## ప్రాంగణ నియమాకల్లో ఎంపికైన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి ):**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చదివిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఎంసీఏ, ఎంబీఏ, లో ఏడుగురు, ఇంజనీరింగ్ బీటెక్ సిఎస్ఈలో ముగ్గురు, ఈసీఈ లో 14 గురు విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఎఫ్ యూఎన్ఎన్ఎల్ మూవింగ్ ది నీడిల్ ఎంటర్ప్రైస్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాదుకు ఎగ్జిక్యూటివ్ ట్రేని ఉద్యోగాలకు ఎంపిక అయినారని ఎంపికయ్యారని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. విద్యార్థులున విజ్ఞానంతో పాటు సాధన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రదర్శించాలని సూచించారు. మీ అమ్మగా ప్రక్రియలు భాగంగా నియామక నియామక నియామకఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రెండు లక్షల నుండి నాలుగు లక్షల వరకు ఉంటుందని కంపెనీ ప్రతినిధి. ప్రతినిధి తెలియజేశారు. నియామక ప్రక్రియ భాగంలో నిర్వహించిన మూల్యాంకన పరీక్ష మౌఖిక పరీక్ష మరియు టెక్నికల్ ఇంటర్వ్యూ ఆధారంగా ప్రతిభ చూపిన



24 మంది విద్యార్థులను ఎగ్జిట్ ట్రేనిగా ఎంపిక చేసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఎఫ్ యూఎన్ఎన్ఎల్ కంపెనీలో ఉద్యోగ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని మరియు వారు చేస్తున్న ఉద్యోగానికి న్యాయం చేకూర్చాలని విద్యార్థులకు తెలియజేశారు అంతేకాకుండా విద్యార్థులను నిర్దేశించి మాట్లాడుతూ కాలేజ్ మేనేజ్మెంట్ ప్రతి విషయంలో విద్యార్థి విద్యార్థులకు సహకరిస్తూ ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మద్దసాని రమేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సి డి సి ఇన్చార్జి టి . వినయ్ మరియు డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి లు,అధ్యాపకులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గంభీరావుపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మరియు అల్యూమిని కోఆర్డినేటర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సమావేశంలో 25 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తన అనుభవాలను వివరించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కళాశాలలో అలుమన కీలక పాత్ర వహిస్తుందని, ప్రస్తుత విద్యార్థులకు అలుమని మార్గ నిర్దేశంగా ఉండాలని సూచించారు. అలుమని ప్రెసిడెంట్ దోసల శంకర్ మాట్లాడుతూ అప్పుడు తాము చదువుకున్నప్పటి వసతుల కంటే ప్రస్తుతం అన్నీ సౌకర్యాలు ఉన్నందున సద్వినియోగపరచుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని కోరాడు. పూర్వ విద్యార్థి సిహెచ్ రవి మాట్లాడుతూ, మేము చదువుకునే సమయంలో అధ్యాపకులు గాని, లైబ్రరీ గాని, ల్యాబ్స్ గాని లేనటువంటి పరిస్థితుల్లోనే మేము కష్టపడి చదివి ఈరోజు జూనియర్ కళాశాల అధ్యాపకునిగా పని చేసే స్థాయికి వచ్చానంటే ఈ కళాశాల యొక్క గొప్పతనమని తెలిపారు.ప్రస్తుతం బోటనీ అధ్యాపకుడిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గంభీరావుపేట లో పనిచేస్తున్నాడు.పూర్వ విద్యార్థి మరియు గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎ. బ్రహ్మచారి మాట్లాడుతూ,




సమయాన్ని సద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతోని పట్టుదల కలిగివుంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు.ఈ సమావేశానికి హాజరైన అల్యూమిని సభ్యులందరు కలిసి జూలైలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించుకుంటామని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- మార్చిలో 120 ఎఫ్ఐఆర్‌లు నమోదు
- 139 వాహనాలు సీజ్
- 161 మందిపై కేసులు నమోదు
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 08,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా,నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ మాట్లాడుతూ మార్చిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 120 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 139 వాహనాలను స్వాధీనం చేసుకుని,161 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా,రోడ్డు భద్రత,పర్యావరణ సమతుల్యత,ప్రజా శాంతి భద్రతలపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు.డివిజన్ వారీగా టౌన్‌లో 15 కేసులు, 12 వాహనాలు,రూరల్‌లో 73 కేసులు,79 వాహనాలు,హుజురాబాద్‌లో 32 కేసులు,48 వాహనాలు నమోదయ్యాయి.పోలీస్ స్టేషన్‌ల వారీగా కరీంనగర్ రూరల్‌లో 28 కేసులు,జమ్మికుంటలో 15 కేసులు,ఎల్ఎండీ కాలనీలో 15 కేసులు,మానకొండూర్‌లో 10 కేసులు,కరీంనగర్ 2 టౌన్‌లో 9 కేసులు నమోదయ్యాయి. 2026లో మార్చి వరకు మొత్తం 245 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా,357 వాహనాలు స్వాధీనం చేసుకుని,422 మంది నిందితులపై కేసులు నమోదు చేశామని తెలిపారు.అక్రమ ఇసుక తవ్వకం,రవాణా,నిల్వ,విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ప్రజలు సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయంతో పాటు పర్యావరణానికి నష్టం జరుగుతుందని,ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని,తనిఖీలు,నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తామని సీపీ పేర్కొన్నారు.

### చలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమకారుల

## విస్తృత స్థాయి సభకు పిలుపు


- జిల్లా ఫోరం అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి

**జమ్మికుంట, ఏప్రిల్08 ( ప్రజాజ్యోతి ):** ఈనెల 18న జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా ఫోరం అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు జమ్మికుంట మండలం నాగంపేట గ్రామంలో ఉద్యమకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లోని తారనాక మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విజయశాంతి ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. స్థానిక ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగంపేట సర్పంచ్ కప్పల పోచయ్య, తనుగుల సర్పంచ్ జక్కె కిరణ్, వావిలాల సర్పంచ్ కొండా అర్జున్, శంభునిపల్లి సర్పంచ్ రాసపెల్లి సదానందం, టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, చిన్నకోమటిపల్లి సర్పంచ్ ముడెడ్ల కుమారస్వామి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రసమయి

**ఇల్లంతకుంట ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోనిజంగంరెడ్డిపల్లి శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరీ ఫంక్షన్ హాల్ లో రహీంఖాన్ పేట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బీమారి చంద్రయ్యగారి మేనకోడలు అఖిలనవీన్ కుమార్ గార్ల వివాహ వేడుకకు మానకొండూర్ మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.





## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించు కున్న తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు

**వేములవాడ,ఏప్రిల్,8:ప్రజాజ్యోతి :** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వ ర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని తెలంగాణ శాసన మండ లి ప్రతిపక్ష నాయకులు తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనా చారి కుటుంబసమేతంగా దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.అనంతరం స్వామివారి మండ పంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచ నం అందించి, స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

### బదనకల్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో

## వార్షికోత్సవ వేడుకలు ఘనంగా



**ముస్తాబాద్, ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి ):**బదనకల్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో అన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం ప్రధాన ఉపాధ్యాయురాలు పావని శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించగా, 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పిల్లలు చేసిన ప్రదర్శనలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, కాంప్లెక్స్ హెచ్ఎం భూపతి , జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ రాజ్ కుమార్, చారి , ఉపాధ్యాయులు, వార్డ్ మెంబర్లు మా రెడ్డి వెంకట్ రెడ్డి, తుపాకుల యాదగిరి గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కస్తూరి యాదమ్మ మరియు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి చేరాలని అతిథులు ఆకాంక్షించారు.



## న్యాయవాదిని చంపుతానని బెదిరింపు..... చర్యల కోసం న్యాయవాదుల నిరసన...

**వేములవాడ,ఏప్రిల్,8:ప్రజాజ్యోతి.:**వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యుడు, మాజీ అధ్యక్షుడు పిట్ట ల భూమేష్‌ను చంపుతానని బెది రించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీ సుకోవాలని కోరుతూ న్యాయవా దులు ఆందోళన చేపట్టారు.

ఈ మేరకు బుధవారం వేముల వాడ కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్ మాట్లాడుతూ, ధర్మపురి పట్టణానికి చెందిన రౌడీషీటర్ గంగాధర్, పిట్టల భూమేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా ప్రాణహాని బెదిరింపులకు పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు న్యాయవృత్తి గౌరవానికి భంగం కలిగిస్తాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి సంబంధిత వ్యక్తిపై కఠినమైన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, సంయుక్త కార్యదర్శి కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి మొగిలి సుజాత, క్రీడల కార్యదర్శి వంగల కర్ణ, మహిళ ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసి సభ్యులు మారుముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసి మెంబర్ ఉల్లెందుల అనిల్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పెంట రాజు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, కొడిమ్యాల పురుషోత్తం, నక్క దివాకర్, మాదాసు దేవయ్య, కందుల క్రాంతి కుమార్,నరాల శ్రీనివాస్, కాతుబండ నర్సింగరావు, నడిగోట్ల హరికృష్ణ, పిల్లి మధు, రేగుల రాజకుమార్, మహిళ న్యాయవాదులు పడిగెల మమత, నాయిమా నాసారి తదితరులు పాల్గొన్నారు..



## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చ.

- సర్పంచ్ సింగం శ్రీహరి..

**కొనరావుపేట, ఏప్రిల్.08(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని అనుబంధమైన చాంద్ నగర్ లోని రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ దుకాణం దూరంగా ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ని నెరవేర్చాలని వార్డు సభ్యులు సయ్యద్ మస్తాన్ గ్రామ సర్పంచ్ కు విన్నవించగా దీనికి వెంటనే సర్పంచ్ స్పందించి రేషన్ బియ్యాన్ని చాంద్ నగర్ కు తరలించి రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సింగం శ్రీహరి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాన్ని దృష్టిలో ఉంచుకొని బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు మరికొద్ది రోజుల్లోనే రేషన్ షాప్ ను స్థానికంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లంబరాజు ,ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, వార్డు సభ్యులు తాళ్లపల్లి మధు, ఈర్ల పరుశరాములు, రేషన్ డీలర్ రామచంద్రం, జంగిలి భాగ్య, తదితరులు ఉన్నారు.




# మహిళ శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ఏప్రిల్ 08: (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను సరఫరా చేసింది. కాగా బుధవారం గంగాధర మండలం మధురానగర్ గ్రామంలోని ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గం లోని 140 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది హాజరు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి స్మార్ట్ ఫోన్ లను సక్రమంగా వినియోగించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర ప్రాజెక్ట్ సిడిపివో సల్వాజి నర్సింగారాణి, గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో ధమ్మని రాము, అంగన్వాడి సూపర్వైజర్లు సంతోషి, రేణుక, సుధారాణి, మస్రత్, మిషన్ వాత్సల్య సామాజిక కార్యకర్త కవిత దేవి పాల్గొన్నారు.



## అంబేద్కర్ అవార్డు గ్రహీత మల్లేశంకు సన్మానం

### శాలువాతో సన్మానించిన అల్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**ధర్మారం,ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన సుంచు మల్లేశం ఇటీవల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం ఆయనకు ఘన సన్మానం జరిగింది.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బంజేరుపల్లి తండా అల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సున్నావత్ మోతిలాల్ నాయక్ శాలువాతో మల్లేశంను సత్కరించి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజ్మీర బాలునాయక్,ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్, అజ్మీర రమేష్ నాయక్,సున్నావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### కొలనూరులో సన్న బియ్యం పంపిణీ పరిశీలించిన

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి జిల్లా కొలనూరులో ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ విధానాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు ఆకస్మికంగా పరిశీలించారు. రేషన్ దుకాణానికి చేరుకుని నిల్వలు, పంపిణీ విధానం, బియ్యం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. రాబోయే మూడు నెలలకు సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయా అని స్థానిక డీలర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పంపిణీ అవుతున్న బియ్యం పరిమాణం, నాణ్యతపై స్పష్టత తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు.బియ్యం తీసుకోవడానికి వచ్చిన ప్రజలతో కూడా మాట్లాడి, వారికి సకాలంలో బియ్యం అందుతున్నాయా? డీలర్ ఏమైనా ఇబ్బంది పెడుతున్నాడా? అనే అంశాలను తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సమస్యలు ఉంటే వెంటనే



పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ స్వయంగా కొంతమంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసి వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిజంగా అర్హులకు చేరాలని, ఎలాంటి అక్రమాలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### జాతీయోద్యమానికి ఊపిరి పోసిన, స్వతంత్ర పోరాటాన్ని మలుపు తిప్పిన

## రియల్ హీరో బంకించంద్ర ఛటర్జీ

**విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు.**

**వేములవాడ,ఏప్రిల్,8:ప్రజాజ్యోతి** :బెంగాలీ సాహిత్యపితామహుడు, వందేమాతరం గీత సృష్టికర్త బంకించంద్ర ఛటర్జీ 132వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలువేసిఘననివాళులుఅర్పించడం జరిగింది. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర ఛటర్జీ అగ్రగణ్యుడని, బెంగాలీ సాహిత్యాన్ని కాక సమస్త భారతీ య సాహిత్యాలను ఆయన ఒక శతాబ్దం పాటు ప్రభావితం చేశాడని, పూర్వకాలంలో కానీ ఇటీవల కాలంలో కానీ ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటంలో స్వాతంత్ర్య సమర చరిత్ర లో ఒక మహాకవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జను లను ఉత్తేజపరిచి ఉద్యమింపజేసిన సంఘటన బంకించంద్రుడి విషయంలో లాగా మరొక దేశంలో మరొక దేశ స్వాతంత్రోద్య మంలో సంభవించలేదని, బంకించంద్రుడి వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఊహించలేమని, ఆనాడు బ్రిటిష్‌వా రు వెయ్యి ఫిరంగులు ఎత్తి పెడితే మన భారతీయులు వందేమాత రం నినాదంతో వేయి ఫిరంగులకు మించిన భయాన్ని బ్రిటిష్ వా రిలో పుట్టించారని, వందేమాతరం అని పసిపిల్లల నుంచి వృద్ధు ల దాకా నినదించారని, వందేమాతర గీతం తారకమంత్రంగా పని చేసి గొప్ప స్ఫూర్తిని, ఉద్యమకాంక్షను రగిలించి శక్తివంతమైన జాతీయ గీతం అయినదని, నరనరాల్లో దేశభక్తిని నింపిన వందే మాతర గీతంలో భారతదేశ గొప్పతనం తెలుస్తుందని, బ్రిటిష్‌వారి మెడలు వంచిన సమరఘోష వందేమాతరం అని, దీన్ని 1870లో ఆయన రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య సమరయోధు లకు ప్రధాన స్ఫూర్తిగా నిలిచిందని, బెంగాలీలో ఆధునిక నవలల కు పునాది వేశారని, ఆయన నవలలు సాహిత్య వాహనంగా గద్యాన్ని బలోపేతం చేశాయని, ఆయన నవలలు ముఖ్యంగా ఆనంద మఠం,భారతీయసంస్కృతి,దేశభక్తి ఆత్మగౌరవాన్ని పెంపొందిం చాయని, బంకిమ్ చంద్ర చటర్జీ కేవలం రచయిత మాత్రమే కాదు, సమాజంలోని దురచారలను నిర శించారు రవీంద్రనాథ్ ఠాగూర్, శరత్ చంద్ర చటోపాధ్యాయ వంటి ప్రముఖులకు ఆయన మార్గదర్శకుడని, బంకించంద్ర ఛటర్జీ కేవలం నవలా రచయిత గా కాకుండా, దేశభక్తిని మరియు జాతీయ చైతన్యాన్ని పెంపొందిం చిన మహనీయుడి చరిత్ర గుర్తించుకుంటుంది.



## ముస్తాబాద్ మండలానికి ఎంపీ నిధులతో 4 బోర్ మోటార్లు మంజూరు

**ముస్తాబాద్, ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలానికి చెందిన గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ నిధుల ద్వారా 4 బోర్ మోటార్లు మంజూరు చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ తెలిపారు. మంజూరైన బోర్ మోటార్ల వివరాలు ఇలా ఉన్నాయి:తెర్లుమద్ది గ్రామానికి 1, మొర్రాయిపల్లె గ్రామానికి 1, ముస్తాబాద్‌కు 2 బోర్లు కేటాయించారు.

ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముస్తాబాద్ పర్యటన సందర్భంగా వేసవిలో తాగునీటి కొరత సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి ఎంపీ ల్యాండ్స్ ద్వారా ఈ బోర్ల మంజూరు జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ రోజు తెర్లుమద్ది గ్రామంలో తాగునీటి కోసం బోర్ త్రవ్వింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్, తెర్లుమద్ది గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ (నవీన్), సెక్రటరీ సౌజన్య, ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్



రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మెరుగు అంజగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, ఉపాధ్యక్షులు కాసోడి రమేష్, బూత్ అధ్యక్షులు చిర్రం మహేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ ధను, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.